ఫిబ్రవరి 2004 నుంచి అమెరికాలో ప్రచురితమయ్యే మొట్టమొదటి గ్లోబల్ పత్రిక
తెలుగు టైమ్స్
www.telugutimes.net
The Portal for NRI Telugu Community in USA






# నాట్స్ వాలీబాల్ టోర్నమెంట్ కు అద్భుత స్పందన

Rate this item (0 votes)

Email | Print



## డాలస్ లో క్రీడా స్ఫూర్తిని పంచిన నాట్స్

డాలస్: టెక్సాస్: నాట్స్ డాలస్ టీం తెలుగువారిలో క్రీడా స్ఫూర్తిని రగిలించేంలా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించింది. డాలస్ లోని 5702 అల్ఫా రోడ్ లో ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో 30 టీంలు పాల్గొన్నాయి. అంతర్జాతీయ వాలీబాల్ కోచ్ గోపిచంద్ గోవాడ చేతులు మీదుగా ఈ టోర్నమెంటు ప్రారంభమయింది. వాలీబాల్ టోర్నమెంట్ ప్రకటించగానే చాలామంది తెలుగువారు ఇందులో పాల్గొనేందుకు ముందుకు వచ్చారు. మేము సైతం ఆడతామంటూ ముందుకొచ్చిన వారిలో మంచి వాలీబాల్ ఆటగాళ్లతో నాట్స్ టీంలను సిద్ధం చేసింది.

నాట్స్ కప్, నాట్స్ వాలంటీర్ కప్ ఇలా రెండు రకాలుగా ఈ వాలీబాల్ టోర్నమెంట్లు నిర్వహించింది. మొదటి నుంచి నాట్స్ లో సేవలందిస్తున్న వాలంటీర్ల కోసం నాట్స్ వాలంటీర్ కప్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. ఇందులో నాట్స్ వాలంటీర్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. రెండు రోజుల పాటు ఈ టోర్నమెంట్లు జరిగాయి. నాట్స్ కప్ ను చావోస్ టీం గెలుచుకుంది. రన్నరప్ గా ఫోర్స్ టీం నిలిచింది. అటు నాట్స్ వాలంటీర్స్ కప్ ను అన్ బ్లిక్స్ టీం గెలుచుకోగా...స్పైడర్స్ టీం రన్నరప్ గా నిలిచింది. వరుసగా ఆరు సంవత్సరాల నుంచి నాట్స్ డాలస్ లో ఈ వాలీబాల్ పోటీలు దిగ్విజయంగా నిర్వహిస్తోంది. డాలస్ లో ఉండే తెలుగు కుటుంబాలు కూడా ఈ టోర్నమెంటును చూసేందుకు చాలా మంది వచ్చారు. వాలీబాల్ ఆడే తమవారిని ప్రోత్సాహించారు.

నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్ శ్రీనివాస కోనేరు, విజయ్ వెలమూరి, నాట్స్ నేషనల్ కోఆర్డినేటర్ బాపు నూతి, డాలస్ నాట్స్ చాప్టర్ కో ఆర్డినేటర్ శ్రీనివాస కావూరి క్రీడాకారులను అభినందించారు. నాట్స్ జాతీయ క్రీడా విభాగం ఛైర్మన్ రాజేంద్ర విన్నర్స్, రన్నర్స్ కు ప్రత్యేకంగా ప్రశంసించారు. క్రీడాకారులకు, స్పాన్సర్స్ కు బహుమతులు అందించారు. సౌత్ ఫోర్క్ డెంటల్, టెక్నీ స్మార్ట్ ఈ టోర్నమెంట్ కు స్పాన్సర్లుగా వ్యవహారించారు. రాజేంద్ర మాదల, మురళీ పల్లబోతుల, మురళీ కొండపాటి, బాపు నూతి, శ్రీధర్ విన్నమూరి, ఆది గెల్లి, అజయ్ గోవడ, చైతన్య, సురేంద్ర ధూళిపాళ్ల, తదితరులు నాట్స్ డాలస్ స్పోర్ట్స్ కమిటీతో కలిసి వాలీబాల్ టోర్నమెంట్ విజయానికి కృషి చేశారు.

**View Event Gallery**

Tweet 0 | Like 0 | g+1

« సంగీత నవావధానం తో దివ్యంగా సాగిన టాంటెక్స్ సాహిత్య వేదిక సప్తమ వార్షికోత్సవం

Login to post comments

## Political News


సిటీ కాలేజీలో తెలంగాణ మంత్రులకు చుక్కెదురు


క్షమాభిక్ష తిరస్కరణ


కర్నూలు లో క్యాన్సర్ ఆసుపత్రి


మహంకాళి అమ్మవారికి బంగారు బోనం సమర్పించిన కెసిఆర్


నెల్లూరు జడ్ పి ఛైర్మన్ పదవి వైఎస్ ఆర్ కాంగ్రెస్ కే...







## Find us on Facebook

Telugu Times
Like

40,614 people like Telugu Times.



Facebook social plugin

Copyright © 2014 Telugu Times. All Rights Reserved.

Scroll to Top